జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 12 | మార్చి | 2026 | పేజీలు : 7



# అడవి బిడ్డలకు చదువు వెలుగు

- నేడు గుర్రాల బావిలో కంటైనర్ పాఠశాల ప్రారంభం
- అడవి బిడ్డలకు నాణ్యమైన విద్యకు కొత్త దారి
- మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క




**ఏటూర్ నాగారం మార్చి 11 ప్రజాజ్యోతి :** మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో గుర్రాల బావి గ్రామంలో కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క విచ్చేస్తుండగా గ్రామస్థులు ఘన స్వాగతం పలకడానికి సిద్ధమయ్యారు. "స్వాగతం... సుస్వాగతం" అంటూ ప్రజలు ఆమె రాకను

మిగతా 2 లో...

# ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చర్యలు

- ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులకు అవసరమైన భూ సేకరణకు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అర్ అండ్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుదవారం మీని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని దేవాదుల, గౌరవెల్లి ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతి పై ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కె. శివకుమార్ నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా దేవాదుల ప్రాజెక్టు, గౌరవెల్లి, తపాస్‌పల్లి, అశ్వారావుపల్లి, ఆర్.ఎస్. ఘన్‌పూర్, రిజర్వాయర్ పూర్తి చేయుటకు తీసుకున్న చర్యలు అలాగే ఇంకా ఏమైనా భూ సేకరణ చేయాల్సి ఉన్నదని కమీషనర్ ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులకు అవసరమైన

మిగతా 2 లో...

# పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల అనుమతి పత్ర ప్రతిని అందజేసిన ఎమ్మెల్యే



2 లో...



## అడవి బిడ్డలకు చదువు వెలుగు

(మొదటి పేజీ తరువాయి...)

ఆతృతగా ఎదురుచూస్తున్నారు. దూరప్రాంతాల్లో పాఠశాలలు అందుబాటులో లేకపోవడంతో గిరిజన ప్రాంతాల పిల్లలు విద్యలో వెనుకబడుతున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆధునిక సదుపాయాలతో, సురక్షితమైన తరగతి గదులతో రూపొందించిన ఈ పాఠశాల ద్వారా అడవి ప్రాంతాల్లో నివసించే పిల్లలకు సులభంగా విద్య అందించే అవకాశం ఏర్పడింది. ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. చిన్నారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ గ్రామంలోనే చదువుకునే అవకాశం కలగడం తల్లిదండ్రులకు కూడా సంతోషాన్ని కలిగిస్తోంది. మారుమూల అటవీ ప్రాంతాల్లో చదువు వెలుగులు నింపాలని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గుర్రాల బావి కంటైనర్ పాఠశాల ఒక మంచి ప్రారంభంగా స్థానికులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరుకానున్నారు. "అడవి బిడ్డలకు చదువు వెలుగు గుర్రాల బావిలో కంటైనర్ పాఠశాల ప్రారంభం" అనే ఆశయంతో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రాంతీయ విద్యాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

భూ సేకరణ చేయుటకు త్వరతగతిని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టు, రిజర్వాయర్ లు ఇతర ప్రాజెక్టులకు రిక్విజేషన్ ఇచ్చిన వాటికి సర్వేలు చేసి పెగ్ మార్కింగ్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇట్టి పనులు పురోగతి పై క్రమం తప్పకుండా సమీక్షిస్తానని కమీషనర్ తెలిపారు. ప్రాజెక్టులకు ఇంకా అదనంగా అవసరమైతే రిక్విజేషన్ ను భూమి సేకరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కమార్ ఝా మాట్లాడుతూ భూ సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులు కెనాల్స్, రిజర్యాయర్ పనులలో పురోగతిని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. పనులను త్వరితగతిని పూర్తి చేయుటకు పక్కా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ బి. సీతారామ్, ఈఈ లు, డిఈ లు, ఏఈ లు, రెవెన్యూ శాఖ అధికారులు, ల్యాండ్ అండ్ సర్వే శాఖల అధికారులు, ఎస్డిసి యూనిట్ – 1, 2 అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్ట జాతరలో వైద్య సేవలు అభినందనీయం

- వైద్యాధికారిని సన్మానించిన కిట్స్ వాకర్స్ అసోసియేషన్



**హసన్ పర్తి,మార్చి-11(ప్రజాజ్యోతి):** కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య, వైద్యాధికారి రామ్ భార్గవ్ తో పాటు సిబ్బంది... భక్తులకు అందించిన వైద్య సేవలు మరువలేనివని కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొక్క కుమార్ కొనియాడారు. అనంతరం రామ్ బార్గవ్ ను,వైద్య సిబ్బందిని అధ్యక్షులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా బొక్క కుమార్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలను కాపాడడంలో వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేమని అన్నారు. ఐదు రోజులపాటు కొనసాగిన ఎర్రగట్టు జాతరలో నిరంతరంగా విధి నిర్వహణలో పాల్గొన్న వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జాతర ప్రాంగణంలో విశేషంగా కృషి చేసిన వైద్య సిబ్బందిని సన్మానించడం తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ మిత్రులు తోట సూర్యనారాయణ, గండ్రాతి రాంబాబు, కనపర్తి రమేష్, పొల్లాల శ్రీకాంత్ గౌడ్, మేకల ప్రకాష్, వీసం అనిల్ రెడ్డి గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల అనుమతి పత్ర ప్రతిని అందజేసిన ఎమ్మెల్యే



**హసన్‌పర్తి,మార్చి-11(ప్రజాజ్యోతి):** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారుతోందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు తెలిపారు. హనుమకొండలోని శాసనసభ్యుడి క్యాంపు కార్యాలయంలో బుధవారం హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన మంచాల కమల అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువైన అనుమతి పత్ర ప్రతిని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ అనుమతి పత్రం ద్వారా హైదరాబాద్‌లోని నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన చికిత్స పొందేందుకు ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల వైద్య అవసరాల విషయంలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలుకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో తాను అందించే అనుమతి పత్రాల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలు మంచాల కమల కుటుంబ సభ్యులు ఆపద్కాలంలో అండగా నిలిచిన శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అర్వపల్లి సర్పంచ్ అంబాల ప్రభాకర్, యువ నాయకుడు జట్టి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పందిళ్ల సుచేత ప్రతిభా పురస్కారాలు



**ధర్మసాగర్, మార్చి 11(ప్రజాజ్యోతి)** పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలిక విద్యార్థులకు పందిళ్ళ సుచేత ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు నమస్తే తెలంగాణ వరంగల్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ పందిళ్ల అశోక్ కుమార్ తెలిపారు. ఇటీవల అశోక్ కుమార్ తల్లి పందిళ్ల సుచేత మరణించారు. కాగా, వారి తల్లి పందిళ్ల సుచేత జ్ఞాపకార్థం ప్రతి యేటా ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు బుధవారం ధర్మసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలతో పాటు మెమెంటో, శాలువ తో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాలు అందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిభా పురస్కారాలు అందుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మురళి, స్థానిక సర్పంచ్ మాచర్ల జ్యోతి, ఉపసర్పంచ్ కొంతం కొమురమ్మ, నాయకులు గుర్రపు ప్రసాద్, రొండి రాజు, కునూరు రాజు, దుర్గయ్య, కొలిపాక రమేష్, డాక్టర్ రామరావు తదితరులు పాల్గొన్నారు

## చిట్టీల పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్






**శాయంపేట మార్చి 11 ప్రజాజ్యోతి :** చిట్టీలు అధిక వడ్డీ పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఏసిపి సతీష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల కిషోర్ రెడ్డి ప్రభుత్వ అనుమతి లేకుండా పెరుమాండ్ల చిట్ పేరుతో చిట్టీలు నిర్వహిస్తూ 117 మంది వద్ద నుంచి 1.49 కోట్లు, అలాగే అధిక వడ్డీ ఆశ చూపుతూ మరో 59 మంది వద్ద నుంచి 3.55 కోట్లు తీసుకుని మొత్తం 176 మందిని మోసం చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదుల మేరకు శాయంపేట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. మోసం చేసిన డబ్బుతో హనుమకొండ గోపాలపూర్లోని ఇల్లు, వివిధ ప్రాంతాల్లోని 12 ప్లాట్లు, వ్యవసాయ భూములకు బంగారు, వెండి ఆభరణాలు, 25.39 లక్షల నగదు, క్రెటా కారు సహా సుమారు 8.12 కోట్ల విలువైన ఆస్తులను కూడా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ ఆస్తులు అన్నింటిని స్వాధీన పరుచుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేని చిట్స్లో చేరకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధిక లాభాలు అంటూ చెప్పే పథకాలపై నమ్మకం పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. కేసును వేగంగా ఛేదించిన శాయంపేట సీఐ రంజిత్ రావు, ఎస్ఐ పరమేశ్వర్ , పోలీసు సిబ్బందిని అభినందించారు.

# ఉద్యమకారుడు బత్తుల రాజేందర్ కు సన్మానం

**హసన్ పర్తి,మార్చి-11(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులుగా నియమితులైన బత్తుల రాజేందర్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎరుకొండ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 65వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించినటువంటి బత్తుల రాజేందర్ ను సత్కరించుకునే అవకాశం కల్గినందుకు ఘర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరమ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మోదీనాపురోజు రాము చారి, జనగాని శ్రీనివాస్, జనగాని రాకేష్, జనగాని రాజు, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మాల శ్రీ లక్ష్మి నరసింహస్వామి జాతర ఆదాయం రూ.21,22,410/-

- హుండీ ఆదాయం రూ.13,39,710/-
- వివిధ ఆర్థిక సేవల ద్వారా రూ.7,82,700/-
- జాతర విజయవంతం చేసిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఈఓ ప్రసాద్



**గీసుగొండ,మార్చి 11(ప్రజాజ్యోతి):** మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనర సింహస్వామి జాతరకు ఈ సంవత్సరం 21,22,410/-రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు.మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ముగియడంతో బుధవారం రోజున దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ పరిశీలకులు డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులతో హుండీల లెక్కింపు నిర్వహించారు.జాతరకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన కానుకలను లెక్కించగా ఆదాయము రూ.13,39,710/-రాగా,శీఘ్ర దర్శనం రూ. 100/-టికెట్ ద్వారా 2,29,000/, 50రూపాయల ప్రత్యేక దర్శనం టికెట్ ద్వారా 3,61,200/-,కేశఖండనం ద్వారా 72,500/-,అష్టోత్తరాలు ద్వారా 1,20,000/-రూపాయలు, మొత్తంగా రూ.21,22,410/-ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ ప్రసాద్ తెలిపారు.జాతర ఉగాది వరకు కొనసాగనుండగా మరింత ఆదాయం సమకూరుతుందని ఈఓ ఆశాభావం వ్యక్తం చేశారు.జాతర విజయవంతం కోసం సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు భక్తులకు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి రామాచార్యులు,కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ యాదవ్,సూర్య తండా సర్పంచ్ రాఘవేంద్ర ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి,డైరెక్టర్లు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు ఎస్కే ముజామిల్ తల్లి మృతి

- మంత్రి సీతక్క ఆదేశాల మేరకు నేతల సందర్శనం
- పెద్ద సంఖ్య లో పాల్గొన మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం మార్చి 11 ప్రజా జ్యోతి** మండల కేంద్రంకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్కే ముజామిల్ తల్లి గౌసియా బేగం బుధవారం తెల్లవారు వేకువ జామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు.మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, గౌసియా బేగం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిటమట రఘు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, పోలబోయిన గోపాల్, గంపల శివ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులను తనిఖీ చేసిన ఔషధ నియంత్రణ అధికారి



**వెంకటాపురం,మార్చి 11 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్(ఇంచార్జ్)జన్ను కిరణ్ కుమార్ బుధవారం వెంకటాపురం మండలంలోని మెడికల్ షాపులను తనిఖీ చేశారు.రికార్డ్ మెయింటైన్ చేయకుండా నిబంధనలు పాటించని మెడికల్ షాపులకు షోకాస్ నోటీసులు జారీ చేసి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డ్రగ్గిస్ట్ & కెమిస్ట్ ప్రధాన కార్యదర్శి బచ్చు పూర్ణచంద్రరావు, మండల మెడికల్ షాపుల యజమానులు అంకారావు,నరహరి,రాంబాబు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా పనులను పర్యవేక్షించిన సర్పంచ్ పలిమేల



**పలిమేల మార్చి 11 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో మంచినీటి సరఫరా పనులను బుధవారం రోజున సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి పర్యవేక్షించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జవ్వాజి పుష్పలత తిరుపతి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మంచినీటి వనరుల సందర్శన పనులను పర్యవేక్షణలో భాగంగా స్వయంగా వాటర్ ట్యాంక్ ఎక్కి పారిశుద్ధ్య సిబ్బందితో ట్యాంకు ను శుభ్రపరచిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా గ్రామ ప్రజలకు అందించడమే ధ్యేయం అని అన్నారు. సర్పంచ్ మంచినీటి సరఫరా పై పనులు నిర్వహించిన విధానాన్ని గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ప్రశంసల వర్షం కురిపించడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి, గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ గోవిందరావుపేట మండల నూతన కమిటీ ఎన్నిక



**గోవిందరావుపేట /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు హైదరాబాద్ లో జరిగిన ముఖ్య సమావేశంలో పాల్గొంటున్న కారణంగా హాజరు కాలేకపోయారు.జిల్లా ఉపాధ్యక్షుడు పాస్టర్ జోనాథాన్, జిల్లా కమిటీ సభ్యుడు పాస్టర్ జాన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో మండల కమిటీకి అధ్యక్షుడిగా రేవరెండ్ డేవిడ్. ఉపాధ్యక్షుడిగా పాస్టర్ లాజర్, కార్యదర్శిగా పాస్టర్ అబ్రహాము, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ గోవర్ధన్, ఖజానాదారుగా పాస్టర్ జేమ్స్ , సంయుక్త ఖజానాదారుగా పాస్టర్ ఇస్సాకు ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రైస్తవ సమాజ ఐక్యతకు కృషి చేస్తామని, మండలంలోని అన్ని వర్గాల పాస్టర్లను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లకు సన్మానం

- బ్యాండ్ వాయిద్య కళాకారుల బృందం





**నర్సంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి)**నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మి రామానంద్,నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా లను తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మీకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తాం అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం.రాష్ట్ర అధ్యక్షులు యం డి. చాంద్ పాషా రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు మద్దికుంట్ల యాదగిరి. జిల్లా కమిటీ సభ్యులు మడిపెద్ది రాములు మిట్ట గడపల రవీందర్ (పెద్ద), మండలం అధ్యక్షుడు కుక్క మూడి యోశోబు, ఉపాధ్యక్షుడు ఎండి రఫీ చిన్న,కార్యదర్శి కొయ్యల జహూర్, నాగవెల్లి రమేష్ జన్ను బాబు కొయ్యాల కట్టయ్య పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ వ్యాపారస్తులకు అండగా ఉంటాం

- -చైర్ పర్సన్ పెండెం,లక్ష్మీ రామానంద్



**నర్సంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్ దంపతులను వైస్ చైర్మన్ గంధం నరేందర్లను .కౌన్సిలర్లను సన్మానించిన నర్సంపేట మున్సిపల్ రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ నాయకులు సభ్యులు ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని వ్యాపారస్తులకు తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు.అదేవిధంగా వ్యాపారస్తులకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వెంటనే మున్సిపల్ పరిధిలో పరిష్కరిస్తామన్నారు నర్సంపేట పట్టణంలోని వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదగాలని వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ రూమ్స్ కిరాయి దారుల అసోసియేషన్ అధ్యక్షులు బైరి మురళి ప్రధాన కార్యదర్శి మధు నాయకులు సదానందం. అశోక్. చంద్రమౌళి. మహేందర్. రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నుండి శ్రీశైలం కి స్పెషల్ టూర్ ప్యాకేజి బస్సు

**నర్సంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి )**నర్సంపేట 13/03/2026శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి శ్రీశైలం, మహానంది, బనగానపల్లె, యాగంటి, అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం స్వర్గగిరి దర్శనాల కొరకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేసారు. టికెట్ ధర ఒక్కరికి 2500/-, 3రోజుల ప్రయాణం ఉంటుంది.ముందస్తుగా సీట్ల బుకింగ్ కొరకు 9704644543,9989038476నెంబర్లను సంప్రదించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## ముమ్మరంగా డ్రైనేజీ పూడికతీత పనులు

● రామన్న గూడెం గ్రామ సర్పంచ్ గద్దల నవీన్



ఏటూర్ నాగారం మార్చి 11 ప్రజా జ్యోతి ప్రజా ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క పిలుపు మేరకు రామన్న గూడెం గ్రామంలో ఉన్న డ్రైనేజీ పూడికతీత పనులను చేపట్టి గ్రామంలో విస్తృతంగా పనులు చేపిస్తున్న సర్పంచ్ గద్దల నవీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అన్ని డ్రైనేజీలను పూడిక తీయడం ద్వారా రానున్న వర్షకాలంలో ఎక్కడ నీరు నిలవ కుండా గ్రామాల్లో ఇప్పటినుండే ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టడం జరిగింది అని మంత్రి సీతక్క ఎప్పటికప్పుడు గ్రామ అభివృద్ధి పై చేస్తున్న పనుల పై ఆరా తీస్తున్నారు అని గ్రామంలో ఎటువంటి సమస్య అయినా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని చుచిస్తున్నారు అని అన్నారు అలాగే గ్రామాల్లో అందరూ బాధ్యతగా చెత్త గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని కాలువలో నీటి నిలువతో దోమలు పెరిగి రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని తప్పకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అందరూ బాధ్యతగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేసి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధర్మ రాజు,మాజీ ఎంపీటీసీ కోడి రాంగోపాల్, మార్కెట్ కమిటీ సభ్యులు పెద్ది రాజు కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలి

● మండల వ్యవసాయ అధికారి వీరభద్రం



రాయపర్తి మార్చ్ 11 ప్రజా జ్యోతిమండలంలోని రైతులు రసాయనిక ఎరువులను వాడకాన్ని తగ్గించి జీవన ఎరువుల వాడకాన్ని పెంచి భూసారాన్ని పెంచుకొని అధిక పంటలను పండించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరభద్రం అన్నారు. బుధవారంవరంగల్ జిల్లా రాయపర్తి రైతు వేదిక నందు ఆత్మ – రికగ్నిషను ప్రియర్ లెర్నింగ్ (ఆర్ పి ఎల్) శిక్షణ కార్యక్రమం రెండు రోజులకు గాను బుధవారం నిర్వహించడం జరుగుతుంది. మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా డాట్ సెంటర్– వరంగల్ వ్యవసాయ శాఖ ప్రధాన శాస్త్రవేత్త డా. విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు ప్రధానంగా వరిలో ప్రాధాన్య రకాల ప్రోత్సాహం మరియు హెచ్చి (హెచ్ టి) పత్తి సాగు యొక్క ప్రతికూల ప్రభావం తర్వాత, భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువుల వాడకం సమీకృత వ్యవసాయం, మంచి వ్యవసాయ పద్ధతుల అవలంబన, నూనె పంటలు సాగును అలవాటు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై జీవన ఎరువులు ట్రైకోడెర్మా వీరిడే, సూడమునస్, ఫాస్ఫరస్ సాలి బిలైజింగ్ బ్యాక్టీరియా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవన ఎరువుల వినియోగాన్ని పెంచితే భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చు అని పేర్కొన్నారు. భూమి నుంచి సంక్రమించే అనేక రకాల శిలీంద్ర వ్యాధులను సమర్థవంతంగా అరికట్ట వచ్చని తెలిపారు. విత్తనాల మొలక శాతం పెరుగుతుందని వివరించారు. నేలలో సహజంగా ఉండే ఫాస్పరస్ గడ్డకట్టి మొక్కలకు అందకుండా పోయే అవకాశం ఉన్న క్రమంలో పిఎస్బి వాడకంతో నిక్షిప్త పోషకాల విడుదలకు బాటలు పడతాయని తెలిపారు. మొక్క మెరుగుదల చోటు చేసుకొని ఎక్కువ గా పెరుగుతుందని పేర్కొన్నారు. సబ్సిడీపై జీవ ఎరువులు పొందడానికి ఆసక్తి కలిగిన రైతులు క్లస్టర్ ఏఈఓ లను సంప్రదించాలని కోరారు. ఇఫ్కో కంపెనీ తరఫున వరంగల్ జిల్లా మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ రైతులకు నానో యూరియా నానో డిఏపి వాడకంపై పలు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంపెనీ ద్వారా మట్టి పరీక్షలు మరియు రైతులకు రెండు లక్షల బీమా వరకు తమ కంపెనీ కల్పిస్తుందని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు రావుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తన అనుభవాలు రైతులతో పంచుకోవడం జరిగినది. రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల నగారా

● పోటెత్తిన నామినేషన్లు




నర్సంపేట, మార్చి 11(ప్రజా జ్యోతి) నర్సంపేట స్థానిక కోర్టు ఆవరణలో 2026–27సంవత్సరానికి గాను నిర్వహించనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల సందడి నెలకొంది. ఈ ఎన్నికల్లో వివిధ పదవులకు భారీ సంఖ్యలో న్యాయవాదులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి కొమ్ము రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష పదవికి దొంతి సాంబయ్య, ఠాకూర్ సునీత, సిలివేరు కిరణ్, దాస్యం రంగనాథ స్వామి పోటీ పడుతుండగా, ఉపాధ్యక్ష పదవికి చాగంటి సురయ్య, ఎండి రఫీ, నాగుల రమేష్, లావుడియా తిరుమల్, బండి సురేందర్, కంసాని అశోక్, కోడిదల సాత్విక, తాటికాయల స్రవంతి, నందగిరి రజినీకాంత్ బరిలో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి మోటూరి రవి, ఠాకూర్ సునీత, కొంగర రాజు, నాగుల రమేష్, అంబటి రాజకుమార్, నందగిరి రజనీకాంత్ దరఖాస్తు చేసుకోగా, జాయింట్ సెక్రటరీగా ఎండి రఫీ, నాగుల రమేష్, లావుడియా తిరుమల్, బండి సురేందర్, కంసాని అశోక్, కోడిదల సాత్విక, తాటికాయల స్రవంతి, నందగిరి రజినీకాంత్ నామినేషన్లు వేశారు. కోశాధికారి పదవికి బండి సురేందర్, కంసాని అశోక్, బొద్దుపల్లి అజయ్, భోద సునీత, తాటికాయాల స్రవంతి పోటీలో ఉండగా, ఈసీ సభ్యులుగా కోడిదేల సాత్విక సింగిల్ నామినేషన్ దాఖలు చేశారు. ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయని ప్రస్తుత అధ్యక్షులు కోడిదెల సంజయ్ పేర్కొన్నారు. మార్చి 16 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని, 17న తుది జాబితా విడుదల చేసి, మార్చి 26న ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ఏటూరునాగారం మార్చి 11 ప్రజా జ్యోతి సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన బొల్లె ధనలక్ష్మి రామయ్య, తమ కుమార్తె దివ్యశ్రీ, వివాహం జరిపించడంలో పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న ఆయన, ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.నేడు స్వయంగా ఆ పేద యువతి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఏ ఆడబిడ్డ పెళ్లి ఆగకూడదని, శక్తివంచన లేకుండా పేద ప్రజలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు తుమ్మ మల్లారెడ్డి తాడూరి రఘు, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు అంగాల వీరన్న, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, బట్టు గోపి, గంప కిరణ్,కొండాయి చిన్ని, పెద్ద బోయిన బాలకృష్ణ, గండేపల్లి నాగరాజు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్, ఎర్రల సారయ్య, ఎంపెల్లి రాజు, బోట రమణయ్య, వంగరి బిక్షపతి, కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



వెంకటాపురం,మార్చి 11 (ప్రజాజ్యోతి):ములుగు జిల్లా వెంకటాపురం మండలం సహజ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు.బుధవారం మండలంలోని రాచపల్లి వ్యవసాయ క్షేత్రాలలో ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయం ద్వారా క్రిమిసంహారక,రసాయన మందుల వాడకం తగ్గించవచ్చని తద్వారా పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ శిక్షణ కోసం 125 మంది రైతులను ఒక క్లస్టర్ గా ఎంపిక చేసి వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఏఈవో శ్యాం కుమార్,సిఆర్ పిలు శాంతకుమారి,వెంకటలక్ష్మి ,రాచపల్లి రైతులు పాల్గొన్నారు.

## గురజాల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

● పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



నర్సంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి) జడ్.పి.హెచ్.ఎస్ గురిజాల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవం10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బండారి చందర్ రావు మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో 1992 టెన్త్ క్లాస్ విద్యార్థిగా స్వయం పరిపాలన దినోత్సవం లో హెడ్మాస్టర్ గా పనిచేశాను ఆ తర్వాత జరిగిన పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయి ప్రథమునిగా నిలిచాను ఆ జ్ఞాపకాలు నేనెప్పుడూ మర్చిపోలేను కష్టించి చదువుకుంటే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చని జడ్.పి.హెచ్.ఎస్ గురిజాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 14 నుండి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలలో చక్కగా రాసి 100% ఫలితాలను సాధించాలని అదేవిధంగా రాష్ట్రస్థాయిలో నిలిచే విధంగా అత్యుత్తమ మార్కులను పొంది పాఠశాలకి గ్రామానికి ముఖ్యంగా తల్లిదండ్రులకి పేరును తీసుకురావాలని ఉద్బోధించారు ఆ తర్వాత ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అలాగే ఈ నెల రోజుల సమయం టెన్త్ క్లాస్ విద్యార్థులకు అత్యంత ముఖ్యమని ప్రతిరోజు ప్రతిక్షణం చదువు మీదనే ధ్యాసను ఉంచి చదువుకొని పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని తద్వారా మన ఉపాధ్యాయ బృందం మీ తల్లిదండ్రులు గ్రామ ప్రజలు గర్వించే విధంగా మన విద్యార్థులు ఫలితాలను సాధించాలని అన్నారు .ఈ సంవత్సరం జిల్లా స్థాయి ప్రథములుగా గురిజాల విద్యార్థులు నిలిచేలా మేము చేస్తున్న ప్రయత్నం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు ఉదయం సమయంలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం లో డీఈఓ గా ఏ శ్రీజ, డిప్యూటీ డిఈఓ గా డి అక్షయ, ఎంఈఓ గా శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులుగా తిప్ప మణికంఠ వ్యవహరించారు స్వయం పరిపాలన దినోత్సవం లో 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా నాన్ టీచింగ్ స్టాఫ్ గా వివిధ వృత్తులను చేపట్టి వాటికి జీవం పోసిన తీరు పలవరి ప్రశంసలను అందుకుంది ఆ తదనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థుల విద్యార్థులు ఆత్మీయ వేడుకోలను అందించారు చక్కటి ప్రతిభాపాట చాటినటువంటి విద్యార్థిని విద్యార్థుల కు గ్రామ సర్పంచ్ బండారి చందర్ రావు గారి చేతులమీదుగా బహుమతులను అందించారు జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాల మాకు అన్నింటినీ నేర్పించిందని మా విజ్ఞానం కోసం ఉపాధ్యాయులు పడిన తాపత్రయం మరువలేనిదని మా భవిష్యత్తు జీవితంలో మా గుప్పెడు గుండెల్లో ఉపాధ్యాయుల యొక్క సేవను మేము పదిలంగా దాచుకుంటామని వారి మాటలను నిరంతరం మననం చేసుకుంటూ భవిష్యత్తులో అత్యున్నత సోపానాలను అధిరోహించడానికి ఉపయోగించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ గారి చేతుల మీదుగా హాల్ టికెట్ ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎంఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, ఎం నాగరాణి, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఏం రాజేష్, సిహెచ్ సంతోష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్జీఓస్ ములుగు జిల్లా క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుసేని ముజీబ్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** టిఎన్జీఓస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు అధ్యక్షతన హైదరాబాద్ నాంపల్లిలోని టిఎన్జీఓస్ భవనంలో రాష్ట్ర జేఏసి చైర్మన్,టిఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుసేని(ముజీబ్) చేతులమీదుగా ములుగు జిల్లా 2026 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ..త్వరలోనే ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని త్వరలోనే టీఎన్జీఓస్ 80 వసంతాల కార్యక్రమం పెద్దఎత్తున హైదరాబాద్ లో సిఎం ముఖ్య అతిథిగా నిర్వహిస్తామని మంచి ఫిట్మెంట్ తో పిఆర్సీని పొందుతామని తెలిపారు. ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరుపుతూనే ఇప్పటి వరకు టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల ఏ సమస్య అయిన తమదృష్టికి తీసుకురావాలని వాటిని త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ములుగు జిల్లా టిఎన్జీఓస్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు మాట్లాడుతూ..పెండింగ్ డిఏ లు,పిఆర్సీని సాధించాలని 317 జిఓ బాధితులను ఉపశమనం కలిగించాలని ఈహెచ్ఎస్ పథకం అమలుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్,హైదరా బాద్ సిటీ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అతిథులుగా పాల్గొన్నారు.ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య అసోసియేట్ అధ్యక్షుడు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంబికుమార స్వామి,వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్, సరిత,మహేందర్,శ్రీవాణి, జిసింత , క విత , ర మాదేవి, అనూష,అశోక్,అనిల్, నరేష్,హరికృష్ణ,హరిప్రసాద్, రంజిత్,రాంగోపాల్,హేమంత్,నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు గుగులోతు రమేష్,శ్రీకాంత్, మహేందర్,పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**జనగామ, మార్చి 11 (ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం దందా కొనసాగుతుంది. గల్లీకో బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. రోజుకు 24 గంటలు బెల్ట్ షాపులు నడుస్తుండటంతో మద్యం మత్తులోమందు బాబులు తూగుతున్నారు. ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నిరేత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. వైన్ షాప్ యజమానులు సిండికేట్ చేసుకొని బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం విక్రయించకూడదు అనే నిబంధన ఉన్నప్పటికీ వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారు. గుడి బడి అని తేడా లేకుండా బెల్ట్ షాపులు సృష్టించి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత




**దేవరుప్పుల మార్చి 11, (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీజేపీ జిల్లా నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ పరీక్ష సామాగ్రిని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టాలన్నారు. మంచి మార్కులు సాధించిన వారికి భవిష్యత్తులో ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండబోయిన అశోక్ కుమార్, పాఠశాల సిబ్బంది, బీజేపీ నాయకులు కారుపోతుల అశోక్, సంగి రాజు ఆదర్శ యువమండలి అధ్యక్షులు కారుపోతుల సందీప్ తదితరులున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ ల పంపిణీ





**గణపురం ప్రజాజ్యోతి మర్చి** 11 ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కు హాజరు కాబోతున్న కొండాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కొండాపూర్ గ్రామానికి చెందిన చాడ కృష్ణ స్వామి ముదిరాజ్ ఎగ్జామ్స్ కిట్టును(,పాడ్స్ పెన్స్, పెన్సిల్స్, ఏరైజర్స్, షార్ప్ నర్స్, స్కేల్స్ పౌచెస్ ) సర్పంచ్ మద్దెల విజయ అశోక్ ముదిరాజ్ హెచ్ ఎం ఎం వి చారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచి జిపిఏ సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని శుభాకాంక్షలు తెలిపారు. ప్యాడ్ లను పంపిణీ చేసిన కృష్ణ స్వామికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ తో పాటు బి తిరుమలరెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, బి రామకృష్ణ, ఆర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 11** గణపురం మండలంలోని, అప్పయ్యపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి మాతృమూర్తి . అయిలోని కమలమ్మ నేడు బుధవారం మృతి చెందగా పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా పరుశురాంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు పైడిపల్లి మల్లక్క భర్త రాజ కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గణపురంలో యువ మండల్ వికాస్ అభ్యాన్ కార్యక్రమం




**గణపురం ప్రజాజ్యోతి మర్చి 11** గణపురం మండలం కేంద్రంలో ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోత్ దేవిలాల్ ఆదేశాలతో గణపురం, రేగొండ,చిట్యాల మండలాలకు సంబంధించిన యువ మండల్ వికాస్ అభ్యాన్ కార్యక్రమాన్ని చేపట్టారు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యువతరం యూత్ అసోసియేషన్ ద్వారా మూడు మండలాలకు సంబంధించిన యువజన సంఘాలను బలోపేతం చేయడం యువజన సంఘాలకు రిజిస్ట్రేషన్ యువజన సంఘాలను ఏర్పాటు చేసుకోవడం తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని యువజన సంఘాలను నిర్వహించుకునే విధంగా యువతరం యువజన సంఘం నుండి గణపురం మండలం లో నూతనంగా ఏర్పాటుచేయడంజరిగిందని నిర్వాహకులు తెలిపారు యువతలో యువజన సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి శివను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం 10నుండి 16 వరకు రెండు మండలాల్లో ఉన్న యువజన సంఘాలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛందంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియపరుస్తూ ఇందులో భాగంగా యువతరం యూత్ అసోసియేషన్ యువజన సంఘం సభ్యులు , సాయి తేజ, అజయ్ , దాదు, అభిరామ్ పాల్గొన్నారు.

## ఎస్ఐ అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**గణపురం ప్రజాజ్యోతి మర్చి 11** ఇటీవల గణపురం ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టినబి అశోక్ ను బుధవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జునూ గౌడ్, వడ్ల యాదగిరి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు మూడు రమేష్ నాయక్ డిమాండ్.



**చెన్నారావుపేట మార్చి 11(ప్రజా జ్యోతి)** యాసంగి సీజన్ ముగింపు దశకు చేరుకున్నా, నేటికీ రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడంపై చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు మూడు రమేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతుల పక్షాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. యాసంగి సీజన్ ముగియడానికి కొద్ది రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ, పెట్టుబడి సాయం అందక రైతన్నలు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.పంటల సాగు కోసం రైతులు బయట అప్పులు తెచ్చి, భారీగా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.తెలంగాణలో రైతులకు భరోసా కల్పించేందుకు కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, ఆ పథకాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు.రైతు కష్టాలు, వారి గోస ఈ ప్రభుత్వానికి వినిపించడం లేదా? అని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగాల్సిన పాలనలో, పెట్టుబడి సాయం కోసం రైతులు రోడ్డెక్కడం దురదృష్టకరం. వెంటనే రైతుబంధు విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని మూడు రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.

## ములుగు ఎస్పీని కలిసిన కౌన్సిలర్లు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా పోలీసు అధికారి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ను బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో మాస్టర్ ప్లాన్ తో పనుల అమలు,జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి యుతంగా భక్తులు దర్శించుకునేలా సమర్థ వంతంగా విధులు నిర్వహించినందుకు గాను ఎస్పీని శాలువాతో సన్మానించి స్వీట్లు అందించారు.ఈ సందర్భంగా ములుగులో శాంతిభద్రతలు, ప్రజలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన సమస్యలను కౌన్సిలర్లు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఎస్పీ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా కౌన్సిలర్లు అందరినీ అభినందించి సమస్యల సాధనలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంద్రకోట వాణి కుమార్, బైకని సునీత ఓదెలు,రేసోజు పద్మ వేణుగోపాలచారి,బైకని అనూష సాగర్, కోయిల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి సీతక్క పర్యటన విజయ వంతం చేయాలీ

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న,
- జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్





**ఏటూర్ నాగారం మార్చి 11 ప్రజా జ్యోతి** ఏ టూరునాగార ం లోని గుర్రాలబావి లో కంటైనర్ పాఠశాల ప్రార ంభోత ్సవానికి నేడు గురువారం మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. కావున ఏటూరునాగారం మండలంలోని నాయకులు, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్స వడ్ల వెంకన్న. ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ లు ఒక ప్రకటనలో తెలిపారు

## 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండగొర్ల బాపు



**మహాముత్తారం మార్చి11 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండగొర్ల బాపు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం ఆసన్నమైనది కాబట్టి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు జాటోత్ రాంసింగ్, దేవి సింగ్, రఘుపతి, ప్రకాష్, మంజుల, జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగ చాటున పోడు భూమి సర్వే

- డి ఫ్ ఓ అసలు గుట్టు విప్పాలి.
- ఎల్, హెచ్, పి,స్ డిమాండ్.



**మహా ముత్తారం,మార్చి 11. ప్రజాజ్యోతి** గత ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేసిన పోడు భూముల్లో గుట్టు చప్పుడు కాకుండా భూపాల్ పల్లి అటవీశాఖ అధికారి( డీఎఫ్ఓ) ఎందుకు సర్వే చేయిస్తున్నారో చెప్పాలని చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘాలు గత 35 సంవత్సరాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న పోడు పట్టా భూముల్లో జిల్లాలో అటవీ శాఖ తొమ్మిది రేంజ్ పరిధిలలో విస్తృతంగా అధికారులు సర్వేలు చేస్తుంటే భూపట్టదారులు భయాందోళనకు గురవుతున్నారని పూల్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ, రెవెన్యూ శాఖ, గిరిజన శాఖ అధికారుల సమక్షంలో జాయింట్ సర్వే చేసి 3144 గిరిజన తండాల్లో, గుడాల్లో నాలుగు లక్షల ఐదు వేల ఆరు వందల ఒక ఎకరం భూమి జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ అటవీ శాఖ జిల్లా అధికారి సంతకాలతో కూడిన పోడుభూమి పట్టా పంపిణీ జరిగిందని తెలిపారు .ఇట్టి భూమి పై హక్కులను ధిక్కరించి అటవీ శాఖ అధికారుల సర్వే ఏ ఉద్దేశంతో చేస్తున్నారో తెలుపాలని పేర్కొన్నారు.ఈ సర్వే వెనుక ప్రభుత్వం హస్తం ఉందా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందా తెలుపాలని పేర్కొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో నిలవాలి




**జఫర్ గడ్, మార్చి11, (ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ అన్నారు. దివిటిపల్లి గ్రామానికి చెందిన ఏడు దొడ్ల విజయ యాకూబ్ రెడ్డి 41వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని మా ఇల్లు అనాధ ఆశ్రమ పిల్లలతో కలిసి వివాహ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి లయన్స్ క్లబ్ హంగార్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్ చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మరియు పండ్లు పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా జఫర్గడ్ మండలంలోని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ యాకుబ్ రెడ్డి వారు మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి 9వ తరగతి పదవ తరగతి పిల్లలు చదువులో ప్రతిభను కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహకరంగా బహుమతులు అందజేయునట్లు యాకుబ్ రెడ్డి దంపతులు తెలిపారు. లయన్స్ క్లబ్ జఫర్గడ్ వారిని శాల్వాతో సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. దివిటిపల్లి గ్రామంలో నిరుపేదలకి పుట్టినరోజు సందర్భంగా వివాహ వార్షికోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణీతో పాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి అంచూర్ యుగంధర్ కార్యదర్శి మెరుగు బాలరాజు మా ఇల్లు ఆశ్రమ నిర్వాహకులు మాధ శ్రీధర్ పూజ, క్లబ్ సభ్యులు మెరుగు రాజు, రొడ్డ రాజు, దాంశెట్టి సోమేశ్వర్ సంతోష్ కుమార్ శివప్రసాద్ భువనగిరి శ్రవణ్ కుమార్ దివిటిపల్లి గ్రామస్తులు తిరుపతి రెడ్డి జితేందర్ రెడ్డి ఎస్పాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగడ్డ స్మశానవాటిక స్థలాన్ని మార్చాలి

- అధికారులకు మనుబోతులగడ్డ ప్రజల వినతి



**ఖానాపురం, మార్చి 11(ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డ స్మశానవాటిక రోడ్డు ప్రక్కనే ఉండడం ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని మనుబోతులగడ్డ గ్రామస్థులు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తహశీల్దార్ ఎన్.రమేష్,ఎంపీడివో కార్యాలయం,ఖానాపురం ఎస్ ఐ రఘుపతికి వినతి పత్రం అందజేశారు. మనుబోతుల గడ్డకు వెళ్ళే దారిలో పెద్దమ్మ గడ్డ రోడ్డు పక్కన స్మశాన వాటిక ఉండడం వల్ల నిత్యం రాత్రి పగలనక వెళ్ళే మనుబోతులగడ్డ, బండమీదిమామిడి తండా, ఆయకట్టు రైతులకు భయానక వాతావరణం తో ఇబ్బందులు ఏదుర్కోనవలసి వస్తుందన్నారు. పెద్దమ్మగడ్డ స్మశాన వాటికను అక్కడి నుండి వేరేచోటకు మార్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మనుబోతుల గడ్డ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్, మనుబోతులగడ్డ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు, మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే నాగుల్ మీరా, మనుబోతుల గడ్డ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఆబోతు మహేందర్, శివరాత్రి వెంకన్న వార్డ్ మెంబర్ ఆబోతు రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ మునుకుంట్ల యాకన్న, శివరాత్రి రమేష్, బోదాసు వెంకన్న, ఎస్.కె మై పాషా, దున్నపోతుల ఎల్లస్వామి, బానోతు శ్రీను, వల్లెపు సాయిలు, బొంత కుమార్, కుంచం వెంకన్న, భూక్య హరి, ఓర్సు సంపత్, మర్రి మహేందర్, పోతుల రాకేష్, మర్రి మధు, ఎద్దు తరుణ్, అజ్మీర మహేష్, అజ్మీర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసావడ్ల బోనస్ వెంటనే విడుదల చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

**మహాముత్తారం,మార్చి 11. ప్రజాజ్యోతి** రైతులకు బోనస్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా కలిగిన రైతులకు వడ్ల బోనస్ వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మండిపడ్డారు. ఎలక్షన్ కోసం రైతుల ఓట్ల కోసం తప్ప రైతుల సంక్షేమం ఈప్రభుత్వనికి పట్టదా అని ధ్వజమెత్తారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాలు కలిగిన రైతులకు బ్యాంకు సమస్య వల్ల అని కారణాలు చెప్పి వడ్ల బోనస్ వేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు దగ్గరకు వచ్చినా రైతు భరోసా 2 సార్లు వేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా రైతులకు రైతు భరోసా మరియు వడ్ల బోనస్ వేయాలి లేకుంటే మహాముత్తారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో



బీజేపీ జిల్లా నాయకులు డాక్టర్ రఫీ, మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సదువలి రావు, బీజేవైమ్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముత్యాల రాజు మండల కార్యదర్శులు అనిల్ రెడ్డి కిశోర్ బిజేవైమ్ మండల ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్, వార్డు మెంబర్ పిల్లి రాజు, నాయకులు రాజు, శ్రీశైలం, శ్రీరామ్, జవహర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం





**తరిగొప్పుల మర్చి 11 ప్రజాజ్యోతి** తారిగొప్పుల బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నెల్లుట్ల జానకి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని ముందుంచుకుని పట్టుదలతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినులు జీవితంలో ఎంతో కీలకమైన దశలో ఉన్నారని అన్నారు. ప్రతి విద్యార్థిని ఆత్మవిశ్వాసంతో చదువుకొని రాబోయే పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు చేస్తున్న కృషిని గుర్తుంచుకుని వారి ఆశలను నెరవేర్చే విధంగా మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ, కష్టపడి పని చేసే నైపుణ్యం ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరుతూ విద్యార్థినులకు పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, అనిత, బాల్ థెరిస్సా, లక్ష్మి , నాగార్జున్ రావు, నరహరి, శైలజ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆరోగ్య సేవలు కనిపించవు.. కార్యక్రమాల్లో మాత్రం ఆశాల ఫొటో పోజులు !

- - ఇంటింటికి సేవలు మాయం.. మీటింగులు, ఫొటోలకే పరిమితమైందా ఆశా వ్యవస్థ ?
- - రికార్డుల్లో ఆశా సేవలు.. గ్రామాల్లో మాత్రం ఆరోగ్య సహాయం ఎక్కడ ?
- - ఆరోగ్య సేవల కంటే ఫొటో సెషన్లకే ప్రాధాన్యం ? ఆశా వ్యవస్థపై విమర్శల వెల్లువ
- - గ్రామాల్లో కనిపించని ఆశాలు.. అధికారుల ముందు మాత్రం హాజరు !



**పర్వతగిరి, మార్చి 11 (ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలను ఇంటింటికి చేరవేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆశా వ్యవస్థపై వరంగల్ జిల్లా పర్వతగిరి ప్రాంతంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామంలో ఆరోగ్య సేవలు అందించాల్సిన ఓ ఆశా వర్కర్ ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అధికారిక కార్యక్రమాలు, సమావేశాల్లో మాత్రం పాల్గొని ఫొటోలకు పోజులిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిండు గర్భిణీ అయినా, పండు ముసలి అయిన ఆశ వర్కర్ ను సాంప్రదిస్తే నేను బిజీగా ఉన్నా, మీటింగ్ లో ఉన్న, అందుబాటులో లేను మీరు వెళ్ళండి నేను వాళ్లకు చెప్తాను అనే సమాధానం తప్ప ఏ రోజు వచ్చింది లేదు ఆమెకు అంత చనువు ఏ అధికారి ఇచ్చారో.. ప్రజలకైతే ఆమె ఏమీ లేదు చేసింది లేదు అంటూ గ్రామ ప్రజలు ఆ.. ఆశ వర్కర్ మీద మండిపడుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆశా వర్కర్లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడం, గర్భిణీ స్త్రీలను నమోదు చేయించడం, చిన్నపిల్లలకు టీకాలు వేయించేందుకు ప్రోత్సహించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాలి. కానీ పలు గ్రామాల్లో ఈ సేవలు పూర్తిగా కనిపించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామాల్లో జ్వరం, ఇతర వ్యాధులు వ్యాపించినప్పుడు ముందుండి స్పందించాల్సిన ఆశా వర్కర్లు కొన్నిసార్లు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలు లేదా అధికారుల పర్యటనల సమయంలో మాత్రం హాజరై ఫొటోలకు పోజులిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆశా వర్కర్ల పనితీరుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో నిజంగా ఆరోగ్య సేవలు అందుతున్నాయా లేదా అన్నది అధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు పర్వతగిరి ప్రాంతంలో ఆశా వ్యవస్థ పనితీరుపై సమగ్ర విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను బయటకు తేవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలి.తూళ్ళ రవి.



**వర్ధన్నపేట మార్చి 11, ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మార్చి 12న నిర్వహించనున్న టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్‌పర్సన్‌గా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా హన్మకొండలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజుని, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని, జిల్లా అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు ని కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగే ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తుళ్ళ రవి, హన్మకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్, వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ నందిపాక భాస్కర్, టీపీసీసీ ఎస్సీ సెల్ సెక్రటరీ అర్షం అశోక్, కాజీపేట్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ రమేష్, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చెన్నారావుపేట మార్చి 11 (ప్రజా జ్యోతి)** పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్‌ఆర్ సి) మండల అధ్యక్షుడు మంద నరేష్ ఆకాంక్షించారు. బుధవారం చెన్నారావుపేట మండలం జల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. సామాజిక బాధ్యతగా విద్యార్థులకు తమ వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నూనే తిలక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షునిగా అయితు బాపు

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్



**మల్హార్, మార్చి 11 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర రజక సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు అయితు బాపు నియామకం అయ్యారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా కమిటీల నియామకంలో బాగంగా తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రజక చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపన్న మాట్లాడుతూ జిల్లాలో రజక సంఘం గ్రామ, మండల కమిటీల నియామకం చేసి రజక సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లా కేంద్రంలో రజకులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ కు, రాష్ట్ర కమిటీ కి అయితు బాపు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి కొండా సురేఖని కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు



**వరంగల్ సిటీ, మార్చి 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ–వరద రాజేశ్వర్ రావు బుధవారం మంత్రి కొండా సురేఖని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఎర్రబెల్లి స్వర్ణ మంత్రి కొండా సురేఖని ఆహ్వానించారు.